క్లుప్తంగా

సంపద తయారీ కేంద్రం పరిశీలన

వల్లూరు : మండల కేంద్రమైన వల్లూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం కేంద్రంలో గ్రామం నుంచి సేకరించిన చెత్తను వేరు చేయడం, వర్మీ కంపోస్టు తయారు మొదలైన అంశాలను పరిశీలించారు. కేంద్ర నిర్వహణ ద్వారా పంచాయతీకి సమకూరుతున్న ఆదాయం గురించి ఆరా తీశారు. కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా మారడంతో పాటు పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని, అన్ని గ్రామ పంచాయతీల్లో కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేసేలా చూడాలని ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ జుబేద, ఈఓపీఆర్‌డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామమూర్తి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సింహాద్రిపురం : మండలంలోని పైడిపాలెం గ్రామంలో శుక్రవారం జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొంటారని మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలతోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : మైలవరం మండలపరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామం సచివాలయం–1 పరిధిలో శుక్రవారం ఉదయం 6 గంటలకు జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలి

పులివెందుల రూరల్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వలి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. టీబీ, లెప్రసీ, గర్భిణుల గురించి తెలుసుకుని అనంతరం రికార్డులను, బయో మెట్రిక్ అటెండెన్స్‌ను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది ప్రభాకర్ శాస్త్రి మృతి



ప్రభాకర్ శాస్త్రి (ఫైల్‌ఫొటో)

పులివెందుల టౌన్ : పట్టణంలోని బ్రాహ్మణవీధికి చెందిన ప్రముఖ న్యాయవాది ప్రభాకర్ శాస్త్రి గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం తెల్లవారుజామున ఆయన హైదరాబాద్ ఆసుపత్రిలో మృతి చెందారు. ప్రభాకర్‌శాస్త్రి 40 ఏళ్లుగా పులివెందులలో న్యాయవాదిగా పనిచేశారు. పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఏజీపీగా, పులివెందుల పంచాయతీ కార్యాలయ న్యాయవాదిగా ఆయన పనిచేశారు. ఆయన మృతి పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, న్యాయవాది కిశోర్‌కుమార్‌రెడ్డి లు సంతాపం వ్యక్తం చేశారు.

10న వాలీబాల్ పోటీలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో ఈనెల 10వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితిల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఈ పోటీలకు 15 ఏళ్ల నుంచి 29 ఏళ్లలోపు యువకులు అర్హులన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ విజేతలకు రూ.3వేలు, రూ.2వేల నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 9వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9966509364 అనే ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం : స్థానిక క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన అర్బన్ పీహెచ్‌సీని ప్రారంభించేందుకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నారని ఎంపీడీఓ శేషా చలపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఏర్పాటు చేసిన పెన్షన్ వారోత్సవాల్లో పాల్గొంటారని, అలాగే కుప్పూరువారిపల్లె సాయిబాబా ఆలయం వద్ద నిర్మించిన వాటర్ ప్లాంటును ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 2వ సచివాలయ పరిధిలోని కుప్పూరువారిపల్లె, అక్కంపేట, కమలాపురంలోని 10, 11వ వార్డుల్లో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.

గృహ నిర్మాణంలో మరింత ప్రగతి సాధించాలి

పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి



చక్రాయపేటలో మాట్లాడుతున్న ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి



పులివెందులలో ఇళ్ల నిర్మాణపనులను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

చక్రాయపేట : మండలంలోని జగనన్న పక్కాగృహాల నిర్మాణంలో మరింత ప్రగతి సాధించాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పులివెందుల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, గృహనిర్మాణ సంస్థ డీఈ బాలగంగన్నలతో కలసి గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఇప్పటికే చక్రాయపేట మండలం అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో గృహ నిర్మాణంలో నియోజక వర్గంలో మొదటి స్థానంలో ఉందన్నారు. మరింత కష్ట పడితే జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిర్మాణంలో ఇళ్లకు సంబంధించి బిల్లులు ఎప్పటి కప్పుడు లబ్ధిదారులకు అందించేలా చూడాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, తహసీల్దారు రాజసింహ నరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి.. సకాలంలో ప్రజలకు అందించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం పాత మార్కెట్‌లో జరుగుతున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లె : పేదలకు పంపిణీ చేసే గృహ నిర్మాణ పనులను లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాయలంలో ఆర్డీఓ వెంకటేశులు, హౌసింగ్ డీఈ బాల గంగన్న, మండల స్పెషలాఫీసర్ రవీంద్రనాథరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలతో కలిసి ఆయన సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టే గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్రమరెడ్డి, ఏపీఎం బాలస్వామి, సర్పంచ్‌లు మధుప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వేముల : మండల వ్యాప్తంగా పక్కాగృహాల నిర్మాణాలలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేసేందుకు సిబ్బంది దృష్టి సారించాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకట బయపురెడ్డి, ఎంపీపీ గంగాదేవిలతో కలసి ఆయన ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలానికి కొత్తగా 348 ప క్కాగృహాలు మంజూరయ్యాయని.. ఆయా సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులతో సమావేశమై ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కొత్తగా మంజూరైన ఇళ్లకు లబ్ధిదారులు పునాదులు వేసుకుంటేనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. అనంతరం ఆయన ఆయా సచివాలయాల పరిధిలో ఇళ్ల నిర్మాణాలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశులు, ఎంఎస్ఓ అర్జునరావు, హౌసింగ్ డీఈ బాల గంగన్న, ఏఈ సుకుమార్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్ర, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులు రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని ఇప్పెంట పంచాయతీ పరిధిలో రెండవ రోజు ఆర్‌టీపల్లె, ఇప్పెంట ఆగ్రహారం, వెంకట్రామ్‌పల్లె, చంద్రప్రతాప్‌కాలనీలలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గడపలో అర్హులను గుర్తించి వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలందరికీ మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, పంచాయతీ సర్పంచ్‌లు కొత్తపల్లి రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జునయాదవ్, సుబ్బరాయుడు, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య. ఎంపీటీసీలు నారే నాగరాజు, వెంకటరెడ్డి, యూత్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, కువైట్ బాషా, బీసీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి రమణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం

మండలంలోని బుగ్గలపల్లె సబ్‌స్టేషన్ నుంచి ఆర్‌టీపల్లె వరకు నిర్మించిన సిమెంట్ రోడ్డును గురువారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుగ్గలపల్లి సబ్ స్టేషన్ నుంచి ఆర్‌టీపల్లెకు వెళ్ళే రహదారి అధ్వానంగా ఉండడంతో పంచాయతీ రాజ్‌శాఖ నిధులతో సిమెంట్‌రోడ్డు వేయడం జరిగిందన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి



ప్రభుత్వ పథకాల గురించి మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతున్నదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మైలవరం మండలపరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎరువుల కోసం రైతన్నలు రోడ్డెక్కి ఘర్షణలకు దారి తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బి.రామయ్య, మార్కె ట్‌యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బరాయుడు, ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, నాయకులు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్, నరసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ఎర్రగుంట్ల : అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎండీఆర్ ఫంక్షన్ హాల్‌లో, చిలంకూరు గ్రామంలోని ఎంబీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు టీ.తమ్మిశెట్టి బాలయ్య, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డిలతో కలసి లబ్ధిదారులకు పింఛన్‌లు అందజేశారు. మున్సిపాలిటీలో 116, రూరల్ పరిధిలో 135 పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రకళ, కమిషనర్ పి.జగన్నాథ్, ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే చిలంకూరు గ్రామంలో వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయి



చెన్నూరులో పింఛన్లును అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పెన్షన్ వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో నవరత్నాలు ఏవైతే ప్రకటించారో వాటిలో ప్రధానమైనది అవ్వాతాతల పెన్షన్ అని తెలిపారు. వచ్చే సంవత్సరం రూ.250 పెంచి రూ.3000 చేస్తారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త పింఛన్లను కూడా మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మండలానికి కొత్తగా మంజూరైన 156 పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్‌రామాంజులరెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకట సుబ్బయ్య, జెడ్పీటీసీ దిలీప్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, మైనార్టీ నాయకులు అన్వర్‌బాషా, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

చక్రాయపేట : పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 111 పింఛన్లను జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డితో కలసి ఎంపీపీ మాధవీ బాలకృష్ణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పులివెందుల ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య ఎంపీడీఓ శివారెడ్డి, తహసీల్దారు రా జసింహ నరేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జె డ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవితో కలిసి వైఎస్సార్ సీసీ నాయకుడు, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ర మణారెడ్డి, సర్పంచ్‌లు, వైస్‌ఎంపీపీలు పాల్గొన్నారు.

పెద్దముడియం : స్థానిక మండల పరిషత్ కార్యాల య ఆవరణలో గురువారం వైఎస్సార్ పింఛన్ కా నుక వారోత్సవాలలో భాగంగా 143 మందికి కొ త్తగా మంజూరైన పింఛన్లను మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, ఎంపీపీ కె.కె.సుధలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, ఎంపీడీఓ రమణయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన శని

పులివెందుల టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు ఓ శని గ్రహమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్, రంగనాథస్వామి ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్, బీసీ సంఘ నాయకులు రాజేష్‌లు అన్నారు. గురువారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లా డుతూ చంద్రబాబు రామరాజ్యం పాలనలో అడుగుపెట్టిన రావణాసురుడితో సమానమన్నారు. నరబలి తీసుకోవడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. చంద్రబాబు పాలనలో కరువు, కాటకాలు తప్ప.. ఏ ఒక్కరూ బాగుపడలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో రైతులు అనేక అవస్థలు పడ్డారని.. అప్పట్లో రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గతంలో 2వేల అడుగుల లోతు బోరు వేసినా నీరు లభించని పరిస్థితి ఉండేదని.. ప్రస్తుతం వంద అడుగుల లోతులోనే నీరు లభిస్తున్నాయని గుర్తు చేశారు.

చెన్నకేశవస్వామి ఉత్సవాల గోడ పత్రాలు అవిష్కరణ

పెండ్లిమర్రి : వెల్లటూరు గ్రామంలో వెలసిన చెన్నకేశవస్వామి ఉత్సవాలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల ఆహ్వాన గోడ పత్రాలను గురువారం కడప నగరంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డిలు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. వాటితో పాటు నూతన క్యాలెండర్లను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, దేవాదాయశాఖ అధికారులు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌కు రంగనాథస్వామి పేరును కొనసాగించాలి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతనెల 24వ తేదీన ప్రారంభించిన వైఎస్సార్ కూరగాయల మార్కెట్‌కు గతంలో ఉన్న శ్రీరంగనాథస్వామి పేరును కొనసాగించాలని బీజేపీ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, భానుప్రకాష్, హిందు సంఘాల నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిని వారు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన రంగనాథస్వామి కూరగాయల మార్కెట్ పేరును మళ్లీ పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, హిందు సంఘ నాయకులు పాల్గొన్నారు.

నేడు పౌర్ణమి మహోత్సవ వేడుకలు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని మోట్నూతలపల్లె గ్రామ సమీపంలో వెలసిన స్వయం శ్రీకోనగవేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే అన్నదాన కార్యక్రమం, రాత్రి 7గంటల నుంచి భజన కార్యక్రమం ఉంటుదన్నారు.

సింహాద్రిపురం : మండల పరిధిలోని గురిజాల అప్పస్వామి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సీతాపతిరావు తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

పచ్చదనం, పరిశుభ్రత ఎంతో అవసరం

వేంపల్లె : ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పచ్చదనం, పరిశుభ్రత ఎంతో అవసరమని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధి పాములూరు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులు శుభ్రత పాటించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివరాం, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి చేయాలి

కమలాపురం : కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలో రైతులు సాగు చేసిన పంటలకు 100 శాతం ఈ–క్రాప్ బుకింగ్ చేపట్టాలని కమలాపురం ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వ్యవసాయ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఈ–క్రాప్ బుకింగ్ ఎంత మేరకు చేశారో మండలాల, ఆర్‌బీకే వారిగా రివ్యూ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 75 శాతం ఈ–క్రాప్ బుకింగ్ చేశారన్నారు. మిగిలిన 25 శాతం కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మీ పరిధిలోని రైతులందరిని కలసి వారు సాగు చేసిన పంటలకు ఈ–క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అలాగే 13వ విడత పీఎం కిసాన్ డబ్బులు ఖాతాల్లో జమ కావాలంటే రైతులు తప్పని సరిగా ఈ–కేవైసీ చేసుకోవాలన్నారు. ఆర్‌బీకే సిబ్బంది వైఎస్సార్ యాప్ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. అలాగే పంట కోత ప్రయోగాలకు సంబంధించిన ఫామ్–1ను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కమలాపురం, వీఎన్‌పల్లె మండలాల ఏఓలు సరస్వతి, శ్యామ్‌బాబు, హబ్ ఏఓ రవిశంకర్‌రెడ్డి, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



నాటుసారా ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

వేంపల్లె : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని బక్కన్నగారిపల్లె గ్రామ శివారు ప్రాంతంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బందితో కలిసి నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. 200 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసంతోపాటు 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని నిందితుడు జయప్ప నాయక్‌ను అరెస్టు చేసి రిమాండ్ విధించారు.

ట్యాబ్‌ల పంపిణీ

చక్రాయపేట : ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆశయం అని జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి అన్నారు. గురువారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గండి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, డీలర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరామమూర్తి, గండి పాలక మండలి సభ్యుడు రామాంజులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, జేవీవీ ప్రతినిధులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం జన విజ్ఞాన వేదిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ వీరారెడ్డి, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు గంగాధరరెడ్డి, జిల్లా కోశాధికారి షమీర్‌బాషా, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

తొండూరు : తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక రూపొందించిన క్యాలెండర్లను జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకతను, సైన్స్‌పట్ల ఆసక్తిని పెంచుతూ ప్రజలలో మూఢ నమ్మకాలను ప్రాలదోలడంలో జేవీవీ కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం వారు క్యాలెండర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల గౌరవాధ్యక్షుడు బి.చక్రపాణిరెడ్డితో కలిసి యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు షామీర్, గంగాధరరెడ్డిలు నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు రామకృష్ణమఠం స్కాలర్‌షిప్

కడప కల్చరల్ : స్వామి వివేకానందుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కడప రామకృష్ణ మఠం ద్వారా ప్రతిభగల విద్యార్థులకు ఈనెల 12న ఆర్థికసాయం చేయనున్నట్లు మఠం కడప కార్యదర్శి స్వామి భీతిహరానంద తెలిపారు. ప్రవాస భారతీయ స్వచ్ఛంద సంస్థ (చిల్డ్రన్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్–సీహెచ్ఈఓ) వారి ఆర్థిక సాయంతో ప్రతి ఏడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభగల పేద విద్యార్థులకు ఈ సహకారం అందిస్తున్నామన్నారు. వారు కోరుకున్న విభాగంలో వారు నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి ప్రతిభ ఆధారంగా ఆర్థిక సహకారం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ గల పేద విద్యార్థులను గుర్తించేందుకు ఈనెల 8న రిమ్స్ సమీపాన గల రామకృష్ణ మిషన్‌లో విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతిభ గల పేద విద్యార్థులు తమ వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, ప్రతిభను నిరూపించడానికి అవసరమైన పత్రాలతో ఉదయం 9.00 గంటలకు రామకృష్ణ మిషన్ ప్రాంగణానికి రావాలని ఆయన వివరించారు.

ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్



విద్యార్థులకు వివరిస్తున్న జియాలజిస్టు ప్రసాద్

జమ్మలమడుగు : ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జియాలజికల్ ఆఫ్ సర్వే ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో జియాలజిస్టు ప్రసాద్ ఎస్పీ డిగ్రీకాలేజీ విద్యార్థులకు గండికోట చరిత్ర, వైభవం, లోయ ఎలా ఏర్పడిందన్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 మిలియన్ సంవత్సరాలక్రితం పెన్నాలోయ ఎర్పడిందని విద్యార్థులకు వివరించారు. గండికోట లోయ దేశంలోనే ప్రసిద్ధిగాంచిందన్నారు. ఇలాంటి లోయ అమెరికాలో తర్వాత గ్రాండ్ కెన్యాన్ తర్వాత గండికోట లోనే ఉన్నాయన్నారు. గండికోట లోయ చిత్రావతి నది వల్ల బహిర్గతమైందన్నారు. పెన్నానది లోయ 200 మీటర్ల వెడల్పుతో వ్యాపించిందన్నారు. ఇది సహజ సిద్ధమైన లోయగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, సీనియర్ జియాలజిస్టు హరికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

శ్రీ రంగనాథస్వామి దేవస్థానము, పులివెందుల (టౌన్), కడప జిల్లా.

శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవములు 05.02.2023 నుండి 13.02.2023 వరకు జరుగును. బ్రహ్మోత్సవములకు గాను ఈ క్రింద కనబరచిన పనులు చేయుటకు కొటేషన్లు కోరడమైనది.

1. 4000 పాంఫ్లేట్స్ (4 పేపర్లు), 48 పేజీలతో 1000 బుక్‌లెట్లు.
2. పూలు సప్లయి చేయుటకు గాను రోజు 6 దండలు ఒక తోమాల. 30 మూరలు పూలు, విడిపూలు (9 రోజులకు)
3. లైటింగ్ డెకరేషన్ గాను, మైకు సెట్ (పెద్దవి) రోజు మేరవణికిగాను డెకరేషన్, జనరేటర్లు–2, సీరియల్ లైట్లు, బారులైట్లు, ఫోకస్ లైట్లు మొదలగునవి. పై పనులు చేయుటకుగాను 5 రోజుల లోప అనగా 09.01.2023 లోపల కొటేషన్లు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయము నందు సంప్రదించవలెను.

తేది: 05.01.2023

సం॥ కార్యనిర్వహణాధికారి
శ్రీ మిట్ట మల్లేశ్వరస్వామి, శ్రీ రంగనాథస్వామి దేవస్థానములు, పులివెందుల.